# ఊరిపంపు ముచ్చటలు

శ్రీ ఇసుకపల్లి దక్షిణామూర్తి

అనగా అనగా ఒకమంచి నీళ్ల పంపు.
ఆ పంపులోనుంచి మంచి నీళ్లు వస్తాయి.
పంపుక్రింద ఒకగట్టు.
ఆ గట్టుకు అన్ని పక్కలా ఖాళీ బిందెలు.
ఒకొక్కచోట ఒకదానిమీద ఒకటి బోర్లపడి
వుంటాయి.
ఆ రోజు నీళ్లు విడిచిపెట్టటం ఆలస్యమయింది.
బిందెల్ని వదిలిపెట్టి మళ్ళీ వద్దామని మహిళలంతా
నీడలోకిచేరారు.

నీళ్లు వస్తున్నాయి-
ఆడవాళ్లు పరుగెత్తుకు వస్తున్నారు
'ఏయ్, ఎవరు నువ్వు కళ్లు కనపడటంలా...'

'కనపడుతుంటే ఎవరు నువ్వు అని ఎందుకు
అడుగుతారు,..'

జవాబు కొంచెం ఆలస్యంగా వస్తుంది.
'నాకు కనపడుతునే వున్నాయి ... నాకేం కళ్లు
పోలా నీకు మాదిరి మంచి నీళ్లు తాగే బిందని
తన్నుకుంటూ పోవటానికి...'

'నీ బిందెని నాకేం తెలుసు...'

'యింకోళ్లదయితే తంతావా...'

'అది యింకోళ్లు అడగాలసిన ప్రశ్న...'

కొంచెం విరామం - బిందెల చప్పుడు, గాజుల
పృడు అంతకంటె బిగ్గరగా వినపడుతుంది.

'బింద నిండకుండానే లాగేస్తున్నావే, యిదేం
సర్కారీ సొమ్ముకాని నీ తాత సొమ్మను
కున్నావా...'

'నా తాత సొమ్ముంటే యిక్కడికెందుకొస్తాను,
తేరగా వచ్చిందిగదా అని బింద నిండిపోయి
పార్లిపోతున్నా చూస్తూ వూరుకోమంటావా...'

'బోడి పెత్తనం...'
'ఎవరు బోడో అందరికీ తెలుసు...'

బింద ఖంగుమని పైకిలేచినప్పుడు, చళుక్కుమని
నీళ్లుగచ్చుమీదపడ్డ శబ్దం.

'ఆవిడ తర్వాత నేనూ వచ్చింది, మెనగత్తెలాగా
బింద పెట్టేస్తున్నావే, తీసేయి అక్కడినుంచి...'

'ఒకసారి పెట్టిన తర్వాత తీసెయ్యటానికి నేనేం
ఆవిడలాంటి మనిషినిగాను - తెలుసునా...'

'ఓళమ్మో ... నీ లాంటివాళ్లని చాలామందిని
చూశాను...బింద పెట్టునేనూ చూస్తానుగా...'

'దాన్ని పట్టుకోనియ్యవే, పక్కన మొగాళ్లు
నవ్వుతున్నారు...'

'వీళ్ల జిమ్మడగ,ఎప్పుడు చూసినా నీడలో నిలబడి
వెధవ నవ్వులే, కొంపకి తగులడరాదూ...'

'బిగ్గరగా అనమాక తగాదాకి వస్తారు...'

'పంపు నీళ్లు అట్లా వట్టినే కారిపోతుంటే ఎవరో
వకరు పట్టుకోరాదుటర్రా...'

'మడిగట్టుకున్నానేవ్, మీద నీళ్లుపడితే మీదపడి
నలిచేసి మళ్లా మడిగట్టుకుంటా ఏమను
కున్నారో...'

♦ ♦ ♦

'ఏమత్తా, మీ అమ్మాయికి మనువు కుదిరిందా...'
'ఈ చచ్చినాళ్లకి కట్నాలు కావాలిగదా, ఏడ
నుంచి తెచ్చిపోసేది...'

'మరి చోద్యం...కట్నం తీసుకుంటే ఏంతప్పమ్మా
... పెళ్లాన్ని పిల్లల్ని చచ్చేటంతవరకూ పోషించ
టంలా...'

'నీకూ మొగపిల్లలతోపాటు ఒక్క ఆడపిల్ల యినావుంటే తెలిసేది, నీతులు చెప్పటానికేం...'

'మాటలు తిన్నగా రానివ్వమ్మోయి...మాలావు సాగతీస్తున్నావే...సాగతీయటం అనీ, ఊ ...'

'అక్కడ అకుండెవరే పెట్టింది, అయ్యో నా మతిపోనూ, రావద్దనుకుంటూనే యిక్కడికియిదొ తాను. అనుకున్నంతా అవుతునే వుంటుంది...'

'బామ్మగారూ ... నాదేనండి...'

'మాలపుటకపుట్టావు ... సిగ్గులేదుటే మడి ! గట్టుకువస్తే అక్కడ పెటతావుటే...ఆ...'

'బిగ్గరగా అనకండి మామ్మగారు, ఈ రోజుల్లో
అంటే జైల్లో పెటతారు...'

'అయ్యో దేవుడా, ఎంత అదురుబాటుకాలం
వచ్చిందిరా నాయనా...'

గట్టుమీద పంపులోనుంచి నీళ్లురావటం ఆగిపోయినాయి. పంపు అందరిచేతిలోపడి అటూ యిటూ వూగింది.

ఇంకా నిండని కుండలు ఖాళీగానేవున్నాయి. పంపు నీళ్లు రాకపోయినా నిలబడేవుంది. నీళ్లు రావటంవలన పంపు నిలబడిందనుకున్నవాళ్లు వాళ్ల చేకాళ్లని ముక్కుమీది వేలేసుకున్నారు.

"ఒరే భద్రీ! నేను చెప్పిన నోట్సు వ్రాసుకున్న పుస్తకం తీసికొనిరా"

"అదేమిటిసార్ ! - మీరు ఏరోజు నోట్సు ఆ రోజు చదివి పారెయ్యమన్నారుగా"

అల్లంకి చెల్లాయ్

♦ ♦ ♦

"రాత్రి అంతా మా అమ్మ, నాన్న కలలో కనుపించారండీ-ఎలాగున్నారో ఏమో పాపం! ఒకమారు వెళ్లిచూచి రావాలనియుంది"

"రాత్రి అంతా వాళ్లను చూచావు కదా చాలదూ !"

♦ ♦ ♦

తల్లి కుమార్తెతో "సీతా! ఆముదం త్రాగుతావా ! లేక చంపెయ్యమన్నావా" అని బెదిరించింది.

" నేనెలాగూ చావబోతున్నాను కదా!-యింక ఆముదమెందుకమ్మా!"

యం. వి. రమణమ్మ.


## ఏజంట్లు కావాలి!

రాజమహేంద్రవరం, హైదరాబాద్, సికిందరాబాద్, ఒంగోలు, కడప, తిరుపతి — యింకా యితర ప్రదేశాలలో మాపత్రికలు అమ్మబడని చోట్లలో తమ స్వంత బాధ్యతపై అమ్ముటకు - ఏజంట్లుగా నున్నవారికి రూ. 100/-కు రూ. 20/-లు. కమీషను, ఒక ఫ్రీకాపీ యివ్వబడును.

అడ్వర్టైజుమెంటులను కాన్వాస్ చేయువారికి మంచి కమీషను సదుపాయముల నివ్వగలము.

వివరములకు:

గృహలక్ష్మి కార్యాలయం
రాయపేట, మద్రాసు-14